తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
28 మార్చి 2026
పేజీలు : 8



# కళ్యాణం కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం





- ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు
- వేడుకకు హాజరైన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు

వార్తా మెయిన్ పేజీలో



# భద్రాద్రిలో ట్రాఫిక్ ఇక్కట్లు

## భూ కబ్జాలే కారణమా...?

- ఆర్ అండ్ బి స్థలాలలో స్టే హోమ్ ల నిర్మాణాలా..?
- బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కు ఇరువైపులా కబ్జాదారుల కన్ను

**భద్రాచలం మార్చి 27 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి ఏటా భద్రాచల క్షేత్రంలో జరిగే శ్రీరామనవమి, ముక్కోటి ఉత్సవాల సందర్భంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్ అంతరాయం కలగడం పరిపాటిగా

మిగతా 2లో



## ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు ఘనస్వాగతం





**బూర్గంపహాడ్ మార్చి 27 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ బీపీఎల్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్లో హెలీకాప్టర్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి, కుటుం బసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు శుక్రవారం చేరుకోవడంతో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివా సరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖలతో పాటు జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్రిజ్జు ఘనస్వాగతం పలికారు. భద్రాచలంలో సీతారాముల కల్యాణానికి వచ్చిన వారు ఉదయం 10.42 గంటలకు హెలికాప్టర్ దిగారు. అనంతరం ఐటీసీ గెస్ట్హౌస్కు చేరుకుని 10.50 గంటలకు సారపాక నుంచి భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణానికి రోడ్డుమార్గాన కాన్వాయ్లో తరలివెళ్లారు. అనంతరం కల్యాణతంతు ముగించుకుని అక్కడ ఆలయ అభివృద్ధి పనుల కార్యక్రమంలో పాల్గొని తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు సారపాకలో హెలీప్యాడ్ వద్దకు చేరుకోగా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల వీడ్కోలు పలకగా హెలీకాప్టర్లో హైదరాబాద్కు తిరుగుపయనమయ్యారు.

# భద్రాద్రిలో ట్రాఫిక్ ఇక్కట్లు

మారింది. ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు క్షేత్రం దాటకముందే పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది. ఏర్పాట్లపై విస్తృతంగా నాలుగు ఐదు సార్లు సమావేశాలు పెట్టి విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ బ్రిడ్జి దాటకముందే ట్రాఫిక్ కు అంతరాయం ఎదురయ్యే పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావడమే కాక విధులు నిర్వహించే భద్రతా సిబ్బంది సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే ప్రధాన రోడ్ల వెంబడి ఉండే ఫుట్పాత్ వ్యాపారాలు, వాణిజ్య సముదాయాలు, వ్యాపార కేంద్రాల ముందు ఆక్రమణలపై ఎటువంటి ఆంక్షలు లేకపోవడంతో పరిస్థితి చేయి దాటిపోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాక ప్రధాన వీధులలో కొన్నిచోట్ల వన్ వే ట్రాఫిక్ ఉంటున్నప్పటికీ రోడ్డు మధ్యలో భారీ వాహనాలను పార్కింగ్ చేయడం వలన ప్రధాన రహదారికి వచ్చేముదు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ తూతూ మంత్రం గానే అవి ఉపయోగంలోకి రావడం లేదు. రానున్న పుష్కరాల సమయంలో ఇదే తరహాలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తితే తీవ్ర ఆందోళనకర పరిస్థితి ఏర్పాటుతోందని భక్తులు పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన రోడ్లు, రామాలయ సమీప రోడ్లన్నిటితోపాటు అంతర్గత రోడ్లలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా బ్రిడ్జి సెంటర్ నుండి సారపాక ప్రధాన సెంటర్ వరకు ఇటీవల రెండవ బ్రిడ్జి మార్గం ఉన్నప్పటికీ రెండవ బ్రిడ్జి ఇరువైపులా ఉన్న అప్రోచ్ రోడ్ల అంచున పలు ఆక్రమణలు కొనసాగడంతో పరిస్థితి మరింత ఇబ్బందిగా మారిందని స్థానికులు వాపోతున్నారు. నేషనల్ హైవే దుస్థితి అప్రోచ్ రోడ్ల ఆక్రమణలు అవుతున్నప్పటికీ స్థానిక నాయకులు కొందరు ఆక్రమణలు ప్రోత్సహిస్తున్నారని ఆ శాఖకు చెందిన అధికారులే విమర్శలు గుప్పిస్తున్నారు. తమ చేతిలో ఏమీ లేదని నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ వారి వెనుకున్న నాయకులు వత్తాసు పలకడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విలేకరుల దృష్టికి తీసుకొచ్చారు. శుక్రవారం జరిగిన నవమి వేడుకల సందర్భంగా సుమారు మూడు గంటల పాటు విపరీతమైన ట్రాఫిక్ అంతరాయం కలగడంతో వాహనదారులకు, భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. రోడ్లు వెడల్పు చేసినప్పటికీ అప్రోచ్ రోడ్ ప్రక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాలలో కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ప్రైవేట్ వ్యక్తులు ఆ స్థలాలను ఆక్రమించడంతో ఇటువంటి పరిస్థితులకు దారి తీస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఉత్సవాల సమయంలో వాహనదారులకు కాస్తంత ఊరట కలిగించేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక అధికారులను వివరణ కోరుతూ ఉంటే తమ పరిధిలో లేదని ఎన్ హెచ్ అధికారుల పరిశీలనలోనే ఉన్నాయని తమ దృష్టికి వచ్చిన వాటిపై తగు చర్యలు తీసుకుందాం అనుకుంటే స్థానిక నాయకుల అండదండలతో తమపై గంభీర్యం ప్రదర్శిస్తున్నారని వాపోతున్నారు. అంతేగాక ఆక్రమణదారులకు స్థానిక అధికారులు నోటీసులు ఇవ్వాలని అనుకుంటే అది మీ పరిధి కాదు అని ఆక్రమణదారులు అంటున్నారని, ఎన్ హెచ్ అధికారులకు లిఖితపూర్వకముగా ఇవ్వాలని ఆక్రమణదారులు చెప్పడంతో తాము వెనుతిరిగామని తెలిపారు. సారపాక ప్రధాన సెంటర్ నుండి రెండవ బ్రిడ్జి వెంబడి పలుచోట్ల ఇటీవల ఆక్రమణలు జరిగాయని వాటిని ఎన్హెచ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని అయినా కూడా తగు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని తెలిపారు.

ముందు ముందు గోదావరి పుష్కరాల సమయంలో ఇటువంటి పరిస్థితులు ఎదురవుతే మరింత భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని అన్నారు. ఇది ఇలా ఉండగా భద్రాచలం పట్టణంలోని స్థానిక ఇందిరా గాంధీ విగ్రహం వద్ద గతంలో ఉన్న ఆర్ అండ్ బి స్థలంలో శుక్రవారం జరిగిన శ్రీరామనవమి గత ఏడాది జరిగిన ముక్కోటి ఏకాదశి సందర్భంగా వందల సంఖ్యలో అక్కడ వాహనాలను పార్కింగ్ చేయడం వలన కొంతమేర ట్రాఫిక్ అంతరాయాలను అధిగమించడం జరిగిందని తెలిపారు. రానున్న రామాలయ పున నిర్మాణ అభివృద్ధి, గోదావరి పుష్కర ఘాట్ల ఏర్పాటుకు తొలి విడతగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను రోడ్ల అభివృద్ధికి వెచ్చిస్తే కొంతమేరకు వెసులుబాటు ఏర్పడవచ్చుని అంటున్నారు. బ్రిడ్జికి సమీపాన ఉన్న ప్రజా ఆరోగ్య శాఖకు చెందిన ఖాళీ స్థలంతో పాటు కరకట్ట పైన కొన్ని వాహనాలను పార్కింగ్ చేయడం వలన కొన్ని సమస్యలను అధిగమిస్తున్నామని, అంతేకాక ఆర్ అండ్ బి పాత స్థలంలో ఇంకా కొన్ని వాహనాలను నిలుపుదల చేసుకోవడంతో కొంతమేరకు సమస్యలను అధిగమించడం జరిగిందని ఇటీవల స్థానిక అధికారులు చెప్పడం కోసం మెరుపు. భవిష్యత్తు కాలంలో ఆర్ అండ్ బి స్థలాన్ని రామాలయ భూ నిర్వాసితులకు కేటాయించడం వలన సమస్యలు మరిన్ని ఉత్పన్నం అవుతాయని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వం సరైన భూ నిర్వాసిత ప్యాకేజీ ఇచ్చినప్పటికీ భద్రాచల పరిపాలన సౌలభ్యానికి అతి కీలకమైన స్థలాలను కేటాయించడం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా సంబంధిత స్థలంలో స్టే హోమ్ లు నిర్మాణాలు చేసుకొనుటకు కొంతమంది భూ నిర్వాసితులు ఇప్పటినుండే కబ్జాలకు తెర తీస్తున్నారు. ఇంకా ప్రభుత్వం భూ నిర్వాసితులకు స్థలాలు అప్పజెప్పనప్పటికీ ఇప్పటినుండే అక్కడ వారి వారి స్టే హోమ్ ఇతర వాణిజ్య సముదాయాలకు మార్గం సుగమం చేసుకొనేందుకు పావులు కదుపుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉత్సవాల సమయంలో భక్తులకు, వాహనాల పార్కింగ్ కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి స్థలంలో నిర్వాసితులుకు నివాస స్థలాలు కేటాయిస్తే అవి సక్రమంగా వెసులుబాటుకు రావని, ఒకవేళ కేటాయిస్తే సరైన ఉపయోగం లేకపోగా వాణిజ్య సముదాయాలకు మార్గం సుగమం అవుతుందని మరికొందరు చెబుతున్నారు. ఇప్పటికే భద్రాద్రి క్షేత్రంలో జరిగే ఉత్సవాల సమయంలో వసతి సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఒకవేళ ప్రైవేట్ వసతి గృహాలలో గదులు కావాలన్నా యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా మామూలుగా ఉన్న సమయాలలో ఉన్న గది అద్దె కంటే నాలుగైదు రెట్లు ఎక్కువ చెబుతూ వారిని నిలువు దోపిడి చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు లేని ప్రైవేట్ విశ్రాంతి వసతి గృహాలు, స్టే హోమ్ లు తయారు అయినప్పటికీ వాటిపై అధికారులకు ఆజమాయిషి లేక సరైన పార్కింగ్ ఇవ్వడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్థానిక అధికారులు, దేవస్థానం సమన్వయంతో ఆలోచించి సరేన నిర్ణయాలతో ముందుకు సాగాలని... భక్తులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరుతున్నారు. అంతేగాక సీతారాముల కళ్యాణం, ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఇక్కడ విధులు నిర్వహించే వివిధ శాఖల అధికారులు, వారి సిబ్బందికి తోపాటు, వివిధ ప్రాంతాల నుండి బందోబస్తుకు వచ్చే పోలీసులకు సైతం అనేక చోట్ల వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ భక్తులకు సరైన వసతులు లేక స్వామివారి దర్శనం చేసుకొని వెనువెంటనే వెను తిరగటం పరిపాటిగా మారింది. ఇకనైనా పాలకులు స్పందించి కీలకమైన స్థలాలలో దేవాదాయ శాఖ వసతి గృహాలను, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని భక్తులు ముక్తకంఠంతో విన్నవించుకుంటున్నారు.



## వైభవంగా సీతారాముల కళ్యాణం

**సూర్యాపేట(జనంసాక్షి):**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల బేబీ మూన్ స్కూల్ వద్ద సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవ 29వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మంటపంపై రాములోరి కళ్యాణాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ వేడుకల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ, కౌన్సిలర్లు గునగంటి హేమ సతీష్,గండూరి పావని కృపాకర్,డాక్టర్ రామ్మూర్తి, దిలీప్ రెడ్డి, రాజేష్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, మాజీ కౌన్సిలర్లు గుణగంటి రాములు, కక్కిరేణి శ్రీనివాస్,ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పెద్దిరెడ్డి రాజా,అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, ఆలేటి మాణిక్యం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం



**నేరేడుచర్ల (జనంసాక్షి):**
శ్రీరామనవమి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో శ్రీ కోదండ,రామాలయంలో సీతారాముల కళ్యాణాన్ని ఆలయ కమిటీ సభ్యులు, ఆధ్వర్యంలో కన్నుల పండుగా అర్చకులు శ్రీనివాస శాస్త్రి అత్యంత వైభవంగా వేదమంత్రాలు నడుమున సాంప్రదాయ బద్ధంగా సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. అలాగే శ్రీ కోదండ రామాలయానికి కొప్పుల నర్సిరెడ్డి శారద దంపతుల పంచలోహ ఉత్సవ విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చందమల్ల జయబాబు,07 వార్డు కౌన్సిలర్ వాసా జ్యోతి శేఖర్, పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**తిరుమలగిరి (సాగర్) మార్చి 27 (జనంసాక్షి):**



మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అశేష భక్తజనుల మధ్య కన్నుల పండుగ గా జరిగింది . ఆలయ ధర్మకర్త శాగం నాగిరెడ్డి దంపతులు స్వామి వారికి పుట్టు వస్త్రాలు సమర్పించారు .వేద పండితులు మురళీధరాచార్యులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో దేవస్థాన ఎండోమెంట్ ఆఫీసర్ జ్యోతి, తిరుమలగిరి సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్, మేడ్చల్ ఏ సీ పి చవ్వ శంకర్ రెడ్డి దంపతులు, సాగర్ సిఐ శ్రీను నాయక్ , తిరుమలగిరి ఎస్సై కె వీరశేఖర్ శాగం పెద్దిరెడ్డి , శాగం రాఘవరెడ్డి ,నాగేండ్ల వెంకటరెడ్డి, పసుపులేటి కృష్ణ, పిట్టల కృష్ణ, ఆవుల నాసర్ రెడ్డి , నాగేండ్ల కృష్ణారెడ్డి , నర్సింగ్ వెంకన్న ,మహేశ్వరం రాంబాబు, రాచమల్ల ఆంజనేయులు అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



## అంగన్వాడి భవనము నిర్మాణానికి పనులు ప్రారంభం

**కనగల్లు, మార్చి 27 (జనం సాక్షి)**
మండలంలోని తురకపల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడి భవనం నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కటికనేని నళిని వెంకటేశ్వరరావు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యురాలు తమ పొదుపు లావాదేవీల సమావేశాలను ఒకే చోట నిర్వహించుకొనుటకు భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లమ దాస్ ప్రవీణ్, వార్డు సభ్యులు బైరు కిరణ్ మాదాసు గిరి ఆది మల్ల ముత్తమ్మ, మాజీ ఎంపీటీసీలు కే నాగరాజు, బి రఘు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కే పవన్ కళ్యాణ్, సోషల్ మీడియా కన్వీనర్ పగిళ్ల జాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారావు, లింగయ్య, సహదేవ్, గోపాల్, శంకర్, అంజయ్య తదితరులున్నారు.

## గుడిపల్లి రామాలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం..!

**పి.ఏ.పల్లి/గుడిపల్లి, మార్చి 27 (జనంసాక్షి )**



గుడిపల్లి మండల కేంద్రంలో ఆలయ కమిటీ నిర్వాహకులు సముద్రాల శేఖర్ మరియు విడియాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుడిపల్లి రామాలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,అనూష దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూన్రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విడియాల బిక్షమయ్య,సముద్రాల ఆంజనేయులు, ఇంజ రమేష్ రెడ్డి,పోచంరెడ్డి లింగారెడ్డి,నల్ల మధు, సుబ్బారావు, మంచాల శ్రీనివాస్ దంపతులందరూ కలిసి కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం గుడిపల్లి గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**వలిగొండ, మార్చి 27 (జనంసాక్షి)**

మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని రామాలయాలలో వేద మంత్రోచ్ఛరణాలు మధ్య కనులు పండుగ రాములోరి కళ్యాణ్ జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, టేకుల సోమవారం సర్పంచ్ పడమటి మమత రెడ్డి, దాసిరెడ్డి గూడెం సర్పంచ్ రాపోలు గోపి, ఉప సర్పంచ్ రావుల ధనమ్మ పద్మ రెడ్డి,గుడి చైర్మన్ దంతూరి పరమేష్ గౌడ్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఇస్కిల్ల గ్రామంలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



**రామన్నపేట, మార్చి 27 (జనంసాక్షి):**

మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో శుక్రవారం స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యోజన సంఘం సభ్యులు రాపర్తి గణేష్, పిండి మల్లేష్, ఉపేంద్ర చారి, మాధవరెడ్డి, సత్యనారాయణ, సంజీవ, అశోక్ రెడ్డి, శశ్వంత్ రెడ్డి, నర్సిరెడ్డి, రాపర్తి రవి, సాయికుమార్, పరశురాములు, మహిపాల్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం స్ఫూర్తిదాయకం

**సూర్యాపేట (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తాలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామ కళ్యాణ సహిత వసంత నవరాత్రి ఉత్సవాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సీతారాముల కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ ఇంటి నుంచి సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక మండపంపై ఉంచి వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ శ్రీరాముని జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల మధు గౌడ్, విగ్రహాల దాత పోలగాని ఉపేందర్ గౌడ్, పోలగాని ధనుంజయ గౌడ్, కారింగుల వేణు, కొండా రాజేష్, సలిగంటి నాగయ్య, పర్వతం ఉపేంద్ర చారి,గుణగంటి మధు, కంచగట్ల జానయ్య, తాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణ మహోత్సవం

**హుజూర్‌నగర్ రూరల్, మార్చి 27 (జనంసాక్షి) :**



మండలం పరిధిలోని శ్రీనివాసపురం, అమరవరం, లక్కవరం,లింగగిరి, అంజలిపురం, వేపలసింగారం, గోపాలపురం, బూరుగడ్డ కర్మాయలగూడెం, మగ్దిగూడెం గ్రామాల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలకు గ్రామ ప్రజలు, భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ శ్రీరామనవమి హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగని ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి మరియు ధర్మస్థాపనకు గుర్తుగా సీతారామ కళ్యాణం జరపడం ఆచారం అన్నారు. శ్రీరాముడు ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజాపాలకుడుగా లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకు కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని భవిష్యత్ తరాలకు ఎంతో ఆదర్శనీయమైనదని కొనియాడారు. శ్రీరాముడు సత్యవాక్పరిపాలకుడు అని వారి ఆదర్శ వ్యక్తిత్వాన్ని స్మరించుకుంటూ శ్రీరాముని అడుగుజాడల్లో నడవాలని ఈ పండుగ ప్రేరేపిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ గ్రామాన సీతారాముల కళ్యాణ మహోత్సవం



**కనగల్లు, మార్చి 27 (జనంసాక్షి)**

శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని గ్రామ గ్రామాన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేదమంత్రాలతో దేవతామూర్తుల కు పట్టు వస్త్రాలను అలంకరించి, మంగళాధారణ గావించి ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించగా ప్రజలు ఆనందంగా దేవుని కళ్యాణాన్ని తిలకించి అనంతరం భక్తులు కానుకలను సమర్పించుకొని తీర్థప్రాదాలను స్వీకరించారు. సాయంత్రం దేవతామూర్తులను ఊరేగింపు చేశారు. ఆయా కార్యక్రమాల లో స్థానిక సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### కళ్యాణం జరిపించిన వేద పండితులు

### భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు

**తుంగతుర్తి మార్చి 27 (జనంసాక్షి)**

తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఈ మేరకు మండల కేంద్రంలోని పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం జరిపించారు, భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిట కిట లాడాయి, వేడుకల సందర్భంగా ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు, మామిడి ఆకులతో, స్వాగత తోరణాలతో విద్యుత్ దీపాలతో ఆలయాలను అలంకరించారు, సీతారాముల కళ్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా చూసి ఆలయాలకు తీసుకువచ్చారు, అనంతరం మధ్యాహ్నం బాజా భజంత్రీల తో వేదమంత్రోచ్చారణల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సీతారాముల కళ్యాణాన్ని కనులారా చూసి తరించారు, ఈ మేరకు భక్తులు సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల పురోహితులు, ఆయా గ్రామాల సర్పంచులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## వైభవంగా సీతారామ కళ్యాణం

**సూర్యాపేట (జనంసాక్షి):**

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని దాసాయిగూడెం, శాంతినగర్,హనుమాన్ నగర్, గిరినగర్ లో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మంటపంపై రాములోరి కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు.మధ్యాహ్నం జీలకర్ర బెల్లం సీతారాములపై ఉంచి శ్రీరామ నామస్మరణల నడుమ మాంగల్యధారణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వార్డు ప్రజలు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో ఆరో వార్డు కౌన్సిలర్ చిలుమల సునీల్ రెడ్డి, దాసాయిగూడెం ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ మహేష్ రెడ్డి, కార్యదర్శి సైదిరెడ్డి, కట్కూరి చంద్రారెడ్డి, బానోతు కిషన్, శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సభ్యులు తెప్పలి మధు, పొదిల శ్రీకాంత్, నాయని శ్రీనివాసరావు, పొదిల సతీష్, తెప్పలి సత్యనారాయణ, బక్క చిన్నకొండయ్య, నాయని వెంకటనారాయణ, శాంతి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి కోదండరామచంద్ర స్వామి ఆలయం చైర్మన్ కొత్త రామనరసయ్య, ఆండాలు, కొత్త పవన్ కుమార్, అర్చకులు వినోద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

### కనుల పండుగగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం..!



పి.ఏ.పల్లి మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి కీర్తిశేషులు పానుగంటి రామనాథం కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

**జనంసాక్షి.పి.ఏ.పల్లి**

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు కుప్పిరెడ్డిగూడెంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఏడో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జగదభిరాముని కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండేటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆవుల రాజేందర్ రెడ్డి,కౌన్సిలర్ వెంకటి శేఖర్ రెడ్డి,బొళ్ల శ్రవణ్ రెడ్డి, చిట్లెంకి యాదగిరి, ఉప్పల సత్తిరెడ్డి, బొళ్ల అశోక్ రెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.






## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 27 (జనంసాక్షి):** మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ మేకల రామకృష్ణారెడ్డి, మంజులదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా శ్రీరామ నామ స్మరణతో మారుమ్రోగగా, భక్తులకు బెల్లం పానకం, ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్, దేవాలయ వైస్ చైర్మన్ వారాల వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల రామచంద్రారెడ్డి, కోశాధికారి బొక్క మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల చొక్కారెడ్డి, ప్రచార కార్యదర్శి దుంపల ముని భగవాన్, సంయుక్త కార్యదర్శి మేకల రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వారాల వాసుదేవ రెడ్డి, చిలుకల మల్లేష్, మేకల రామలింగారెడ్డి, వంగేటి సత్తిరెడ్డి, వారాల రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగూడెంలో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 27 (జనం సాక్షి):** మండలంలోని పెద్దగూడెం గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి 40వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ, శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఫకీరు లతా నర్సిరెడ్డి,ఫకీరు మల్లారెడ్డి, ఏలూరు బాల్‌రెడ్డి, మన్నెం ప్రభాకర్ రెడ్డి, చింతల వెంకటరెడ్డి, ఉప్పల శేఖర్ రెడ్డి, నాయకులు కందాల యాదిరెడ్డి, గట్టు రాంరెడ్డి, ఫకీరు యాదిరెడ్డి, గుడి కమిటీ చైర్మన్ ఆడకు కృష్ణ, కొంగరి సాయి కిరణ్ రెడ్డి, ధనరెడ్డి లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కాసుల శ్రీధర్, ముత్యాల వెంకటేశ్వర్, బాలు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి

### సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి

**చింతలపాలెం(జనంసాక్షి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చింతలపాలెం పోలీసులు దొండపాడు గ్రామం వద్ద ప్రయాణి కులకు, కార్మికులకు రోడ్డు నియమల పట్ల అవగాహన కార్య క్రమం నిర్వహించి రోడ్డు భద్రత,ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచనలు చేసి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భద్రతా కార్యక్రమాల గురించి పోలీస్ శాఖ వివరించ డం జరుగుతుందని సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి తెలిపారు దీనిలో భాగంగానే రోడ్ అవగాహన కార్యక్రమాల ద్వారా వాహనదా రులను ప్రజలను చైతన్యవంతం చేస్తునామ న్నారు.ప్రమాదాల నివారణకు అవగాహన నియమాలు పాటించడమే ప్రధాన మార్గమ ని అన్నారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించే టప్పుడు హెల్మెట్ ధరించాలని తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదని ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకూడదని కోరారు.



## మాడుగులపల్లి మండలంలో మిన్నంటిన రామనామ స్మరణ ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**మాడుగులపల్లి, మార్చి 27(జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం ఉదయం నుండే రామాలయాలకు భక్తులు పోటెత్తారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాలను విద్యుత్ దీపాలతో, పూలమాలలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని పురాతన రామాలయాల్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి, తలంబ్రాలు పోసుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, పానకం, వడపప్పు పంపిణీ చేశారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో మండలంలోని వీధులన్నీ మారుమోగాయి. గ్రామాల్లోని పుర వీధుల్లో స్వామివారి శోభాయాత్రలను నిర్వహించారు. మాడుగులపల్లి మండలంలోని రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని రామనామ స్మరణలో మునిగితేలారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

## అంగరంగ వైభవంగ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

### తాజ్ పూర్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరిపించిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్




**భువనగిరి రూరల్, మార్చి 27 (జనంసాక్షి)** తాజ్ పూర్ లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయం లో ముత్యాల పందిరిలో, మామిడి తోరణాలు, పూల మాలల అలంకరణలతో ఎంతో సుందరంగా ముస్తాబు చేసి,భువి నుండి దివికి దిగివచ్చారా అన్న విధముగా,పురోహితుల వేద మంత్రాలతో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం గ్రామ ప్రజలందరి సమక్షంలో అంగరంగ వైభవంగా ఎంతో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శ్రీ సీతా రాముల దివ్య ఆశీస్సులు తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.. తదుపరి గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మరియు పాలకవర్గం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా.ర్యాకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు, పల్లెపాటి క్రిష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు,షేక్ అహ్మద్, మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామంలో ని అన్ని యూత్ ల యువకులు, మహిళ లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొనడం జరిగింది.

## మక్కపల్లి గ్రామంలో ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

గుర్రంపోడు:మార్చి 27 (జనం సాక్షి)
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రోచ్చారణలు, భాజా భజంత్రీల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఎర్ర మాద ఉపేందర్ రెడ్డి- సుమతి, కాలం శ్రీనివాసరెడ్డి-సునీత, కాలం మధుసూదన్ రెడ్డి-శైలజ దంపతులు నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మక్క పల్లి గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందుగుల శ్రీను, స్థానికులు ఊటుకూరి శ్రీనివాస్ రెడ్డి, ఊటుకూరి ముత్యంరెడ్డి, మునుకుంట్ల రాజేష్ రెడ్డి,మేక రఘుపతి రెడ్డి,లంకల అశోక్ రెడ్డి,కంచర్ల వెంకటరెడ్డి,సంగిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సీతారాముల కళ్యాణం





**అన్నపురెడ్డిపల్లి మార్చ్ 27 (జనంసాక్షి)** శ్రీరామ నామంతో మండలంలో ఉన్న అన్ని రామాలయాలు మారు మ్రోగిపోయినాయి. అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని రాజపురం గ్రామంలో గల కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం భక్తులు నడుమ ఆలయ అర్చకులు నరసింహ చార్యులు ఎంతో ఘనంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ భీమిరెడ్డి చెన్నారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వచ్చిన భక్తులకు మంచినీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేశారు.భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి,ప్రియాంక,మందపాటి దామోదర్ రెడ్డి,మౌనిక ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 600 మందికి అన్నదానం చేశారు. సీతారాములు కళ్యాణం సందర్భంగా గ్రామానికి చెందిన వజ్రాల పుల్లారెడ్డి, రామకృష్ణమ్మ దంపతులు సీతాదేవికి వెండి మెట్టెలు,బంగారపు మంగళ సూత్రాలు బహుకరించడం జరిగింది.అదేవిధంగా అన్నదాన కార్యక్రమం కోసం గ్రామంలో గల పలువురు ఆర్థిక సహాయం అందజేశారు. వారికి ఆలయ కమిటీ వారు శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి,కమిటీ సభ్యులు,దుబాకుల,వన్నె చెన్నారావు వెంకన్న,తేజవత్ శ్రీను,సిద్ధు,వెంకట కృష్ణ, శేఖర్, మధు, అశోక్, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**అన్నపురెడ్డిపల్లి మార్చ్ 27 ( జనం సాక్షి )** శ్రీరామ నామంతో మండలంలో ఉన్న అన్ని రామాలయాలు మారు మ్రోగిపోయినాయి.అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో గల కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం భక్తులు నడుమ ఆలయ అర్చకులు కలిసపుడి ఆంజని కుమార్ శర్మ ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ బన్నే నాగేశ్వరావు ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వచ్చిన భక్తులకు మంచినీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేశారు.ఈడూరి మధుసూదన్ రావు దంపతులు, గుండు రాములు దంపతులు, చేవల్ల వెంటేశ్వరావు దంపతులు పసుపు లేటి క్రిష్ణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 1000 మందికి అన్నదానం నిర్వహించారు. సీతారాములు కళ్యాణం సందర్భంగా గ్రామానికి చెందిన కామినేని నర్సిహారావు దంపతలు బంగారపు మంగళ సూత్రం 1 ఉచ్చవమూర్తికి బహుకరించడం జరిగింది. గౌర వెంకట క్రిషయ్య కుమార్తె చేవల్ల మౌనిక వెంకటేశ్వరావు దంపతులు రామాయణం మహాకావ్యాన్ని చీర మీద ముద్రించి అమ్మవారికి బహుకరించారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం కోసం గ్రామంలో గల పలువురు ఆర్థిక సహాయం అందజేశారు.



# చింతకాని లో ఘనంగా శ్రీ రాములవారి కళ్యాణం

## తలంబ్రాలు సమర్పించిన సర్పంచ్ కిలారు మనోహర్ దంపతులు

**చింతకాని, మార్చి 27(జనంసాక్షి)**
చింతకాని మండల కేంద్రంలో శుక్రవారం నాడు శ్రీ సీతారామ స్వామి కళ్యాణం ఘనంగా గ్రామ పెద్దలు నిర్వహించారు. చింతకాని రామాలయం ఆవరణలో సీతా సమేత రాముల వారి కల్యాణ మహోత్సవం అర్చకులు ఫణిహారం గోపి చర్యులు ఘనంగా నిర్వహించారు.స్వామి వారి కల్యాణ మహోత్సవానికి చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు దంపతులు, చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు దంపతులు,మాజీ చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ మల్లెల సత్యనారాయణ దంపతులు తలంబ్రాలను సమర్పించి స్వామి వారి కల్యాణ మహోత్సవం లో కుటుంబ సమేతంగా పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి వారి సన్నిధి లో మహా అన్నధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కిలారు జగన్మోహనరావు,మాజీ చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు. శ్రీ సీతా రామ కళ్యాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కనుల పండుగ గా, వైభవంగా రాములోరి కళ్యాణం

- ○సాయి బాలాజీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణమహోత్సవం..
- ○కోలాటాలతో నృత్యం చేస్తూ సీతారాములను ఊరేగించారు..









**మణుగూరు, మార్చి 27 (జనంసాక్షి):**
లోక కళ్యాణానికి ఆదర్శ దంపతులుగా కొనియాడే ఆ సీతారాముల కళ్యాణం ఎంతో కమనీయం. శుక్రవారం మణుగూరు మండలం అశోక్ నగర్ లోని సాయి బాలాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సీతరామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీరామ నవమి (చైత్ర శుద్ధ నవమి) న రాముని జన్మదినంతో పాటు సీతారాముల కళ్యాణం జరపడం ఒక విశేష సాంప్రదాయం. రాముడు మధ్యాహ్నం 12 గంటలకు జన్మిస్తే, అదే సమయంలో సీతాదేవితో వివాహం జరిగింది. నవమి నాడు మధ్యాహ్న కాలం శుభ సమయం అత్యంత పవిత్రమైనది. ఆ సమయంలో కళ్యాణం జరపడం వల్ల సకల దోషాలు తొలగి, కుటుంబానికి శ్రేయస్సు కలుగుతోంది. జన్మించిన రోజే వివాహం జరగడం దైవికమైనదిగా, లోక కళ్యాణకరంగా భావిస్తారు.

**సీతరాములు ఆదర్శ దంపతులు:**
రాముడు మర్యాద పురుషోత్తముడు, సీతమ్మ ఆదర్శ సతి. వారి వివాహాన్ని స్మరించుకోవడం వల్ల సమాజంలో ధర్మం, భక్తి పెరుగుతాయని, ప్రతి ఏడాది సీతారాముల కళ్యాణం జరిపించడం వెనుక ఆధ్యాత్మిక, సాంఘిక ప్రకృతి పరంగా చూస్తే శ్రీరాముడు వర్షాలకు కారకుడైతే, భూమి పుత్రిక సీతాదేవి సారవంతమైన భూమికి ప్రతీక. వీరిద్దరి కళ్యాణం వల్ల సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండుతాయని, తద్వారా లోకానికి ఆకలి బాధలు తీరుతాయని, వారిద్దరి కళ్యాణం నిర్వహించడం వల్ల మనకు లేనివి(యోగం) లభిస్తాయని ఉన్నవి భద్రంగా (క్షేమం)ఉంటాయని పండితులు చెబుతారు. నేటి సమాజంలో దంపతుల మధ్య సఖ్యత, ప్రేమ పెరగడానికి, ఆదర్శవంతమైన కుటుంబ వ్యవస్థను గుర్తుచేసుకోవడానికి ఈ కళ్యాణం ఒక ప్రేరణగా నిలుస్తుంది. భక్తితో సీతారాముల కళ్యాణం వీక్షించడం,చేయడం వల్ల పాపాలు తొలగిపోతాయని, పెళ్లి కానీ యువత ఈ కళ్యాణం లో పాల్గొనటం వల్ల వచ్చే ఏడాది లోపు కళ్యాణం జరుగుతుందని నమ్మకం.

**శాంతి సౌఖ్యాలు :**
మా వివాహం అయిన తర్వాత దేవాలయాల్లో సీతారామ కళ్యాణం కోసం వెళ్తే దగ్గర నుంచి చూసే పరిస్థితి ఉండేది కాదు.అలా కొంత కాలం గడిచింది. మనమెందుకు చేయకూడదని ఆలోచన వచ్చి పండితులను సంప్రదించిగా మీ ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో చేయటం వల్ల సానుకూల శక్తి పెరుగుతుంది దంపతుల మధ్య కలహాలు తగ్గి అన్యోన్యత పెరుగుతుంది కుటుంబంలో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు. గత ఏడాది ఆయన భారం వేసి కళ్యాణం జరిపించాము. ఆ సీతారాముల ఆశీస్సులు మా ఉండటంతో ఆర్థికంగా, ఆరోగ్యంగా బాగుంది. ఈ సంవత్సరం దాతల సహకారంతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించామని తెలిపారు.

**-దోసపాటి ధర్మారావు, స్వర్ణలత**
**సాయి బాలాజీ సూపర్ మార్కెట్ మణుగూరు.**



అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు బెల్లం పానకం పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో సాయి బాలాజీ ఉత్సవ కమిటీ, సాయి నగర్, అశోక్ నగర్, గ్రామ పెద్దలు,పట్టణ ప్రముఖులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిద్దాం

**మధిర, మార్చి 27 (జనంసాక్షి):**



అన్ని పండుగలు కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం సూచించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లెందులపాడులో అభయ ఆంజనేయ స్వామి ఆలయ వద్ద జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో చైర్మన్ దంపతులు పాల్గొని భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను చైర్మన్ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. నవమి ఉత్సవాలు ధనిక, పేద, కుల వర్ణ తారతమ్యంలేకుండా ప్రజలనందరని ఏకం చేశాయని ఈ సంప్రదాయాన్ని కొనసాగించి శాంతియుత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, బోడెపుడి గోపీనాథ్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చావా సత్యనారాయణ, మల్లాది హనుమంతరావు, అభయ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ నీరుకొండ సుభాష్ బాబు, మన్యంపల్లి, రత్నకుమారి, వాసిరెడ్డి ప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవేతంగా శ్రీ సీతారాముల స్వామి

# కళ్యాణ మహోత్సవం

### ఆలయ అభివృద్ధికి కృషి లక్ష విరాళం, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



**నూతనకల్ మార్చి 27 (జనంసాక్షి)**

శ్రీరామనవమి సందర్భంగా రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మిర్యాల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది ఈ వేడుకలు భక్తుల నడుమ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి గుడి చైర్మన్ మన్నెం పరమేష్ ఆహ్వానం మేరకు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయన సీతారాముల స్వాములవారి కోనేరు ఆధునీకీకరణ కోసం లక్ష రూపాయలు దేవునికి విరాళంగా ఇవ్వడం జరిగింది వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఎస్సై రావుల నాగరాజు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సీతారాముల వారి ఎదుర్కోలు, పట్టు వస్త్రాల సమర్పణ, తలంబ్రాల కార్యక్రమం, అనంతరం కళ్యాణోత్సవం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరాముల వారి ఆశీర్వాదాలు పొందారు ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ మన్నెం పరమేష్ తో పాటు డైరెక్టర్లు, జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్, గోరుగంటి రామచంద్రరావు, ఇరుగు కిరణ్, మెంచు అశోక్, దశరథ, వేల్పుల వెంకట మల్లు, రఘు, ఉదయ్, కిరణ్, రమేష్, నరేష్, వెంకన్న, నగేష్ తదితర నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## రాములోరి సేవలో రామ్ కో..

**భద్రాచలం మార్చి 27 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం, ముక్కోటి ఏకాదశి సందర్భంగా గత 30 ఏళ్లుగా విశిష్ట సేవలు అందిస్తున్న రాంకో.. శుక్రవారం జరిగిన మహోత్సవానికి సైతం తమ వంతు సాయం అందించారు. అందులో భాగంగా 10 వేల మజ్జిగ ప్యాకెట్లను వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు స్థానిక డీలర్ చారుగుళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు రాంకో నిరంతరంగా సేవలు అందిస్తోందని మునుముందు సైతం ఇదే తరహాలో సేవలు అందిస్తామని కంపెనీ యాజమాన్యం ప్రకటించినట్లు తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలకు సైతం తమ వంతు సాయం అందిస్తామని తెలిపారు.



## వాడవాడలా ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

**చంద్రుగొండ, మార్చ్ 27( జనంసాక్షి):**

శ్రీరామనవమి ని పురస్కరించుకొని చంద్రుగొండ మండలంలో వాడవాడల ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించారు. ప్రత్యేకంగా వేసినా మంటపాల వద్ద భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల మధ్య సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. చంద్రుగొండ అయ్యన్నపాలెం మద్దుకూరు దామరచర్ల బెండలపాడు రాయకంపాడు పోకలగూడం తదితర గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**కొండమల్లేపల్లి, మార్చి 27 (జనంసాక్షి):**

శ్రీరామ నవమి పండుగను చైత్రశుద్ధ నవమి నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు శ్రీరాముడు జన్మించిన రోజుగా, సీతారాముల కళ్యాణం జరిగిన రోజుగా శ్రీరామ నవమికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఈ సందర్భంగా భక్తులు ఉపవాసాలు, భజనలు, రాముని పట్టాభిషేక వేడుకలు, కళ్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి రామానుగ్రహం కోసం ప్రార్థిస్తారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయంలో రాములోరి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. కళ్యాణం కనులారా చూసేందుకు పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. రాములోరి కళ్యాణం తర్వాత భక్తులకు పానకం, వడపప్పు, పులిహోర ప్రసాదాలు పంచారు. అనంతరం భక్తులకు దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం 6:00 నుండి గ్రామ పురవీధులు, ప్రధాన రహదారుల వెంట రథోత్సవం తేరు ఊరేగింపు ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.





## సీతారామ కళ్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎంఎల్ఏ సండ్ర

**పెనుబల్లి, మార్చి 27(జనంసాక్షి):**

శ్రీరామ నవమి సందర్భంగాశుక్రవారం పెనుబల్లి మండలంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పెనుబల్లి కోదండ రామాలయం మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి సత్తుపల్లి మాజీ ఎం ఎల్ ఏ సండ్ర వెంకట వీరయ్య హాజరై కళ్యాణాన్ని తిలకించారు, అనంతరం బీసీ కాలనీలోనూతనంగా నిర్మించిన శ్రీ కుబేర ఆంజనేయ స్వామి విగ్రహాన్ని సందర్శించి విగ్రహానికి పూలమాలలు వేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సండ్ర వెంట పెనుబల్లి సర్పంచ్ బాణోత్ పాప, బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు కుప్పిరెడ్డిగూడెం లో శ్రీరామ నవమి పర్వ దినాన్ని పురస్కరించుకుని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఏడో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జగదభిరాముని కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండేటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆవుల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్ వెంకటి శేఖర్ రెడ్డి, బోళ్ల శ్రవణ్ రెడ్డి, చిట్లెంకి యాదగిరి, ఉప్పల సత్తిరెడ్డి, బోళ్ల అశోక్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ

### కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు పాల్గొనడం

**ఖమ్మం, మార్చి 27 (జనంసాక్షి)**

ఖమ్మం నగరంలోని సారధి నగర్‌లో ఉన్న శ్రీరామ మందిరంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. మంగళ వాయిద్యాల నడుమ మహిళలు సామూహికంగా పాల్గొని సీతారాములపై తమ భక్తిని చాటుకున్నారు. కళ్యాణానికి సంబంధించిన సామాగ్రిని భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్తుండగా, స్థానిక మహిళలు తమ ఇళ్ల ముందు స్వాగతం పలికారు. అనంతరం కల్యాణోత్సవంలో



పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సింగం అంజయ్య, వంగాల వెంకటేశ్వర్లు, చేతి కృష్ణ, వేల్పుల రమణ, తొగరు భాస్కర్, కన్నం రమేష్, బాల్దే



నాగేశ్వరరావు, శనిగరం ఉప్పలయ్య, జెట్ట కృష్ణయ్య, దయ్యాల నాగేశ్వరరావు, చుంచు వెంకటేశ్వర్లు, దాచేపల్లి మల్లయ్య, ఎరకనబోయిన వెంకటేశ్వర్లు, మంగ యాదయ్య, బాలం బిక్షం, ఎమ్మే రామకృష్ణ, గోనెల రవిశంకర్, తవిడబోయిన శ్రీనివాస్, బుంగ శ్రీనివాస్, చిందం సైదులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**హుజూర్ నగర్, (జనంసాక్షి ):**
పట్టణంలోని లక్కవరం రోడ్డులో ఆర్ డి గణేష్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకను అంగరంగ వైభవంగా కన్నుల విందుగా వేడుకను నిర్వహించారు. శుక్రవారం ఉదయం లక్కవరం రోడ్డులోని ప్రజలందరూ కలిసి భారీ ఎత్తున శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మొదటగా ప్రజలందరూ కలిసి హుజూర్ నగర్ పట్టణంలోని రామాలయం గుడి వద్దకు మేళ తాళాలతో వెల్లి శ్రీ సీతారామచంద్రస్వామి వారి విగ్రహాలను ట్రాక్టర్ లో భారీ ఊరేగింపుతో తీసుక వచ్చి తలంబ్రాలు తయారు చేసి తీసుకురాగా అర్చకులు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని పూలతో ఎంతో అందంగా అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించి శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణం ఎంతో వైభవంగా కమనీయంగా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి తలంబ్రాలు సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ పులిచింతల వెంకటరెడ్డి, 14 వ వార్డు కౌన్సిలర్ కవితబాబురావు, లక్కవరం రోడ్డులోని ప్రజలు, మహిళలు, పెద్దలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి



శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం తీదేడు గ్రామం రామాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకుని సీతా రాములవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా సాగింది.వేద పండితుల మంత్రోచరణలు,వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా అంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిగిందని సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆమె తెలిపారు.సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్ధించనున్నట్టు ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆమె అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా శ్రీసీతారాముల కల్యాణం

**- భక్తులకు మంచినీరు, మజ్జిగ, పానకం, పులిహోర ప్యాకెట్లు పంపిణీ**

**బూర్గంపహాడ్ మార్చి 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం అంబరాన్నంటాయి. మండల కేంద్రమైన బూర్గంపహాడ్ తో పాటు పారిశ్రామిక ప్రాంతమైన సారపాక, పలు గ్రామాల్లో శ్రీరామనవమిని పురస్కరించుకుని పలు గ్రామాల్లోని ఆలయాల్లో శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణాన్ని అర్చకులు, పూజారులు వైభవంగా... కన్నులపండువగా నిర్వహించారు. సారపాకలోని సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో, శివాలయాలతో పాటు గాంధీనగర్ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీరాంపురంలోని ఆంజనేయస్వామి, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, సంజీవరెడ్డిపాలెం, మోరంపల్లిబంజర్ ఆలయాల్లో ఆలయకమిటీ నిర్వాహకులు శ్రీసీతారాముల కల్యాణాన్ని వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. రాములోరి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం నుంచే ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్న సమయంలో స్వామివారి కల్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు సారపాకకు చెందిన వ్యాపార సంస్థలు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, పానకం, పులిహోర, మంచినీరు ప్యాకెట్లను అందించారు. దీంతో మండలంలో శ్రీరామనవమి వేడుకలతో సందడి వాతావరణం నెలకొన్నది.



## రామ భక్తుల సేవలో త్రివేణి

**ఖమ్మం, (జనంసాక్షి) :** శ్రీరామ జయ రామ జయ జయరామ అంటూ గత పుష్కర కాలంగా భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థలు భక్తుల దాహార్తిని తీర్చడం కోసం తమ వంతు కృషి చేస్తున్నాయి. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రామభక్తులకు సేవ చేయడం సాక్షాత్తు శ్రీరాముడికి సేవ చేయడం గానే మేమందరం భావిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తుల కోసం భద్రాచలం బస్టాండ్లో డిపో ఆర్ఎంఓ సరిరామ్ గారు,ఎస్సై నవిత గారు చేతుల మీదుగా ప్రారంభించిన మజ్జిగ మరియు మంచినీటి ప్యాకెట్ల వితరణ కేంద్రం ద్వారా యాత్రికుల దాహం తీర్చే ప్రయత్నం జరుగుతుంది. అలాగే రామాలయం దగ్గరలో ప్రారంభించబడిన కేంద్రంలోనూ మజ్జిగ మరియు మంచినీటి ప్యాకెట్లు వితరణ జరిగింది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాదాపు 50 వేల మజ్జిగ ప్యాకెట్లు, 50 వేల మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉడతా భక్తిగా భక్తులకు సేవ చేసుకోవడం ఆ శ్రీరామచంద్రుడు తమకు ఇచ్చిన ఓ చిరు అవకాశం గా భావిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , మరియు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని శ్రీరాముని సేవలో తరించారు.

## అంతా రామమయం, కమణీయం శ్రీ సీతారాముల కల్యాణం

చండూరు, మార్చి 27 (జనంసాక్షి)



చండూరు మండల కేంద్రంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కనులపండువగా జరిగింది. స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 11:45 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈ వేడుకను వైభవంగా నిర్వహించారు.అయోధ్యానగర మహారాజు దశరథుని జ్యేష్ఠ పుత్రుడైన శ్రీరామచంద్రుడికి, మిథిలా నగర ప్రభువు జనక మహారాజు పుత్రిక అయిన సీతాదేవికి జరిగిన ఈ వివాహ వేడుకను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పెళ్లికొడుకు అలంకరణలో రామయ్య, పెళ్లికూతురు అలంకరణలో సీతమ్మ భక్తులకు కనువిందు చేశారు. భద్రాద్రి రాముడిని తలపించేలా జరిగిన ఈ వేడుకలో స్వామి, అమ్మవార్ల రూపాలు భక్తులను కట్టిపడేశాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మరియు ప్రముఖులు ఈ కళ్యాణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఆలయ ప్రాంగణమంతా "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగిపోయింది. భక్తిశ్రద్ధల నడుమ జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించారు.

**నాగిరెడ్డి పల్లి రామాలయం లో దేవాలయ వ్యస్థాపకులు రావి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో**

## వైభవంగా సీతారాముల కళ్యాణం





**భువనగిరి రూరల్, మార్చి 27(జనంసాక్షి)**
శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామాలయం లో ఆలయ చైర్మన్, వ్యవస్థాపకులు రావి నర్సింహా రెడ్డి కుటుంబం సభ్యుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన పూజారి జ్యోషి పవన్ శర్మ నేతృత్వంలో మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ మహోత్సవంలో కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదం మరియు అన్నదాన వితరణ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రావి సురేష్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చుక్క స్వామి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ బిఆర్ఎస్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ క్యాసాని శేఖర్, మాజీ సర్పంచ్ చింతల లక్ష్మి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కర్ణాకర్, వార్డు సభ్యులు చింతల దేవేందర్, ఎలిమినేటి సురేష్ రెడ్డి, కొత్త ఐలమ్మ, జిట్ట మౌనిక ప్రశాంత్ రెడ్డి, గాదె శేఖర్, భువనగిరి నియోజకవర్గ బీసీ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్, రావి అశోక్ రెడ్డి, కాసాని వెంకటేష్, గ్రామ యువకులు,పెద్దలు, మహిళలు, కూచిపూడి నృత్య కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.